పంటల సాగులో విత్తనాల ఎంపిక కీలకం

గోపాల్‌పేట, మే 27: పంటల సాగులో అధిక దిగుబడులు సాధించాలంటే యాజమాన్య పద్ధతులతోపాటు నాణ్యమైన విత్తనాల ఎంపిక చాలా కీలకమని ఏవో అనిల్‌కుమార్ అన్నారు. రేవల్లి మండలంలోని చెన్నారం రైతువేదికలో సోమవారం విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులు విత్తనాన్ని వ్యవసాయశాఖ అనుమతి పొందిన డీలర్ల వద్దనే కొనుగోలు చేయాలన్నారు. తప్పనిసరిగా రసీదు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈవో ఫెరోజ్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

రైతులు తప్పకుండా రసీదు పొందాలి

మదనాపురం, మే 27: విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుంచి రైతులు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని ఏఈవో స్పందన అన్నారు. సోమవారం మండలంలోని నెలవిడిలో రైతులకు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో విత్తనాల కొనుగోలు విషయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లూజుగా ఉన్న సంచుల్లో ఉన్న విత్తనాలు కొనుగోలు చేయరాదన్నారు.

కేటీదొడ్డి మండలంలో..

కేటీదొడ్డి, మే 27: వానకాలం సాగుకు విత్తనాలు కొనేటప్పుడు రైతులు జాగ్రత్తలు, అధికారుల సూచనాలు పాటించాలని ఏఈవో ప్రీతిసుధ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో రైతులకు విత్తనాల కొనుగోలుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈవో మాట్లాడుతూ పంటలు మంచి దిగుబడితో పండాలంటే విత్తనాలు ముఖ్యమన్నారు. లూజు విత్తనాల సంచులు కొనకూడదని, విత్తనాలు తీసుకునే దుకాణంలో రసీదు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.

విత్తన కొనుగోళ్లలో జాగ్రత్తలు తీసుకోవాలి

అయిజ, మే 27 : వానకాలం సీజన్ ప్రారంభమవుతున్నందున విత్తనాలు కొనేటప్పుడు రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని ఏఈవో లోకరాజు సూచించారు. మండలంలోని ఉత్తనూర్ గ్రామంలో విత్తనాల కొనుగోళ్లు, పంటలకు ఉపయోగించే ఎరువులపై సోమవారం అవగాహన కల్పించారు. విత్తనాలు కొన్న వెంటనే ఒరిజినల్ రసీదును దుకాణ యజమాని నుంచి తీసుకోవాలన్నారు.

లూజు విత్తనాలను కొనొద్దు

వడ్డేపల్లి, మే 27 : లూజుగా సంచుల్లో ఉన్న విత్తనాలను రైతులు కొనుగోలు చేయవద్దని ఏవో రాధ సూచించారు. మండలంలోని పైపాడు, బుడమొర్సు గ్రామాల్లో సోమవారం ఏవో ఆధ్వర్యంలో విత్తనాల కొనుగోలు విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విత్తనాలు కొనుగోలు చేసిన తర్వాత యజమాని నుంచి రసీదు తీసుకోవాలని, పంటకాలం పూర్తయ్యేంతవరకు జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. అలాగే కోయిలదిన్నె, జిల్లెడుదిన్నె గ్రామాల్లో కూడా అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో ఏఈవో వినోద్‌కుమార్, చంద్రకళ, రైతులు పాల్గొన్నారు.

మల్దకల్ మండలంలో..

మల్దకల్, మే 27: మండల కేంద్రంలోని రైతువేదికలో రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన కొనుగోలు విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఏవో రాజశేఖర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కుర్తిరావుల చెర్వు ఏఈవో ఖాజా, పెద్దొడ్డి ఏఈవో సుజాత, మల్దకల్ ఏఈవో రాహుల్, రైతులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన సదస్సు

గట్టు, మే 27: విత్తనాలు కొనేటప్పుడు రైతులు జాగ్రత్త వహించాలని ఏఈవో తోహిద్ పేర్కొన్నారు. పంచాయతీ కార్యాలయం ఆవరణలో సోమవారం రైతులకు విత్తన కొనుగోలుపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈవో మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఏఈవోలు అవగాహన సదస్సులు నిర్వహించారు.

వీపనగండ్ల మండలంలో..

వీపనగండ్ల, మే 27: విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు జాగ్రత్తలు పాటించాలని ఏవో ఢాకేశ్వర్ గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని వల్లభాపురంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఈవో విజయ్‌గౌడ్, మాజీ సర్పంచ్ రవీందర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెన్నారంలో అవగాహన కల్పిస్తున్న ఏవో అనిల్‌కుమార్

పంటలపై రైతులకు అవగాహన

ఖిల్లాఘణపురం, మే 27: మండల కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో వానకాలం పంటలు, విత్తన ఎంపిక విధానంపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఏవో మల్లయ్య తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఏఈవో పాండు, మామిడిమాడలో ఏఈవో బాలరాజు, అల్లమాయిపల్లిలో ఏఈవో మాధవి, ఉప్పరపల్లిలో ఏఈవో శ్రీకాంత్, మానాజీపేటలో ఏఈవో రమేశ్, ఆగారంలో ఏఈవో వంశీకృష్ణ సమావేశాలు నిర్వహించి వానకాలం పంటలు, విత్తన ఎంపిక విధానం, కొనుగోలుపై అవగాహన కల్పించారు.

అయిజ : ఉత్తనూర్‌లో విత్తన కొనుగోళ్లపై అవగాహన కల్పిస్తున్న ఏఈవో లోకరాజు

మల్దకల్‌లో రైతులతో మాట్లాడుతున్న ఏవో రాజశేఖర్


నెల్విడిలో మాట్లాడుతున్న ఏఈవో స్పందన

కేటీదొడ్డిలో అవగాహన కల్పిస్తున్న ఏఈవో ప్రీతిసుధ

ప్రభుత్వం తరపున ఆదుకుంటాం

కాలిపోయిన గడ్డివాములను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే విజయుడు

ఉండవెల్లి, మే 27 : మండలకేంద్రానికి చెందిన శ్రీరాములు, రాముడుకు చెందిన గడ్డివాములు నాలుగు రోజుల కిందట నిప్పుంటుకుని పూర్తిగా కాలిపోవడంతో ఎమ్మెల్యే విజయుడు బాధిత రైతులను సోమవారం పరామర్శించారు. అనంతరం ఘటనా స్థలాన్ని పరిశీలించి ఎమ్మెల్యే మాట్లాడారు.

ఇద్దరి రైతుల సంబంధించిన గడ్డివాములు విలువ రూ.లక్షా 60వేల ఉంటుందని ప్రభుత్వం తరపున అందుకుంటామన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు దామోదర్‌రెడ్డి, రజాక్, రైతులు తదితరులు న్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

ఫిర్యాదులను స్వీకరిస్తున్న ఎస్పీ రక్షితామూర్తి

గద్వాల అర్బన్, మే 27: శాంతి భద్రతలకు సంబంధించిన ప్రతి ఫిర్యాదుపై తక్షణమే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఎస్పీ రితిరాజ్ పోలీస్ అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ శాఖ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి వివిధ ప్రాంతాలకు చెందిన 12 మంది ఫిర్యాదదారులు తమ సమస్యలపై ఫిర్యాదులను ఎస్పీకి అందజేశారు. బాధితుల ఫిర్యాదులను స్వీకరించిన ఎస్పీ వారి సమస్యలను తెలుసుకొని ఆయా పోలీస్ స్టేషన్ అధికారులకు సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.

పోలీస్ ప్రజావాణికి 11 ఫిర్యాదులు

వనపర్తి టౌన్, మే 27: జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ ప్రజావాణికి 11 ఫిర్యాదులు అందాయని ఎస్పీ రక్షితా మూర్తి తెలిపారు. జిల్లాలోని నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో ఆమె స్వయంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రల పరిరక్షణలో భాగంగా ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పనిచేస్తుందని, బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ సూచించారు. సమస్యలను చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశించారు. భూ ఫిర్యాదులు 4, పరస్పర గొడవలు 4, భార్యభర్తల ఫిర్యాదులు 3 మొత్తం 11 ఫిర్యాదులు అందాయని తెలిపారు.

పనులు వేగంగా పూర్తిచేయాలి

- అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్

పనులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

వడ్డేపల్లి, మే 27 : పాఠశాలలో చేపడుతున్న పనులు నాణ్యతగా ఉండాలని, వేగవంతంగా పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ పేర్కొన్నారు. మండలంలో ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లో కొనసాగతున్న పనులను అదనపు కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశాడు. వెంకట్రామనగర్, జిల్లెడదిన్నె, జక్కిరెడ్డిపల్లె, తిమ్మాజిపల్లె తదితర గ్రామాల్లో జరుగుతున్న పాఠశాలల మరమ్మతుల పనులను పరిశీలించారు.

పాఠశాలలు పున:ప్రారంభం జరిగే సమయానికి అన్ని వసతులు సిద్ధంగా ఉండాలన్నారు. వీరి వెంట ఎంపీవో తిరుపతన్న పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

రైస్‌మిల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శికి సన్మానం

వెంకటరమణను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నేతలు, రైతులు

కొత్తకోట, మే 27: వనపర్తి జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన విశ్వనాథం వెంకటరమణను ఆర్యవైశ్య నేత గుంత మల్లేశ్ ఘనంగా సన్మానించారు. రైతు ఆగ్రో ఇండస్ట్రీట్ యజమాని ఆర్యవైశ్య సంఘం తోపాటు రైస్‌మిల్ అసోసియేషన్ సభ్యుడిగా చురుకుగా ఉండడంతో జిల్లాలో ఈ పదవి కట్టబెట్టారు. కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, రైతులు గోపాల్, కురుమూర్తి, రాజు, రాములు, రాంచంద్రయ్యయాదవ్, ప్రభాకర్‌రెడ్డి, కృపాకర్‌రెడ్డి, శివచారి తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల రవాణాపై దృష్టిసారించాలి

- కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్

వనపర్తి, మే 27: యువత మాదకద్రవ్యాల వినియోగం, చెడు అలవాట్ల నుంచి దూరంగా ఉండేలా కళాశాలలు ప్రారంభమేయ్యే నాటినుంచి ప్రత్యేక దృష్టిసారించడమే కాకుండా, అవగాహన కల్పించాలని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ ఆధ్యక్షతన మాదక ద్రవ్యాల నియంత్రణపై జిల్లాస్థాయి జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. త్వరలో విద్యాసంవత్సరం ప్రారంభం కానున్నదని, అడ్మిషన్లు పూర్తయిన వెంటనే కళాశాలల విద్యార్థులకు మాదక ద్రవ్యాల వాడకంతో జరిగే దుష్పరిమాణాల పై అవగాహన కల్పించాలన్నారు. ఇందుకు ప్రత్యేక నోడల్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని, విద్యార్థులు చెడు అలవాట్లకు బానిస కాకుండా పోలీస్, వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. కృష్ణానది పరివాహక ప్రాంతంలో గంజాయి సాగయ్యే ప్రమాదం ఉందని, దీనిని అరికట్టేందుకు వ్యవసాయ, అటవీ, పోలీస్‌శాఖల ద్వారా సమిష్టిగా నిఘా ఉంచాలని ఆదేశించారు. సాగు చేస్తూ పట్టుబడితే క్రిమినల్ కేసులు పెట్టడమే కాకుండా రైతుబంధు రద్దు చేయాలని సూచించారు.

ఇసుకను అందుబాటులో ఉంచాలి

గృహ నిర్మాణాలు, ప్రభుత్వ పనుల అవసరం మేరకు నాణ్యమైన ఇసుకను అందుబాటులో ఉంచేవిధంగా తాసీల్దార్లు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో మన ఇసుక వాహనంపై జిల్లా స్థాయి కమిటీతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో ఇసుక మాఫియా లేకుండా చేసేందుకు పంచాయతీ కార్యదర్శి నుంచి అనుమతి పొందిన గృహ నిర్మాణాలు, ఇంజినీరింగ్ అధికారుల ఆధ్వర్యంలో గృహ నిర్మాణాలు, ఇంజినీరింగ్ అధికారుల ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రభుత్వ నిర్మాణాలకు ప్రభుత్వ ధరకు ఇసుకను సరఫరా చేసేవిధంగా తాసీల్దార్లు వే బిల్లు అనుమతి ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. స్థానిక అవసరాలకు ఇసుకను ప్రభుత్వం నిర్ణయించిన రేటు ప్రకారం వే బిల్లులు ఇవ్వాలని, అనుమతి కంటే ఎక్కువ ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రెవెన్యూ, పోలీస్, మైనింగ్ అధికారులు సమన్వయంతో పనిచేస్తే ఇసుక అక్రమ రవాణాను అరికట్టవచ్చని తెలిపారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేశ్, తాసీల్దార్ కిషన్‌నాయక్, జూమ్ ద్వారా అదనపు ఎస్పీ రామదాస్ తేజవాత్ , ఆర్డీవో పద్మావతి, మైన్స్ ఏడీ శ్రీనివాస్, డ్రగ్ ఇన్‌స్పెక్టర్, తాసీల్దార్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

గ్రామాల్లో పారిశుధ్యంపై దృష్టి సారించాలి

వనపర్తి, మే 27: వానకాలం సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో పారిశుధ్యంపై అధికారులు క్షేత్రస్థాయిలో దృష్టి సారించాలని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి ఎంపీడీవోలు, ఎంపీవోలతో నిర్వహించిన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఉపాధి హామీ పనులకు సంబంధించి లేబర్ టర్న్ అవుట్ పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు ఉదయం 8 గంటల్లోగా క్షేత్ర స్థాయికి వెళ్లి పనులను పరిశీలించాలని సూచించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు. పెండింగ్‌లో పనుల జాబితా తయారు చేసి డీఆర్డీవోకు అందజేయాలని సూచించారు. ప్రతి ఎంపీడీవో, ఎంపీవో వారంలో ఐదు పంచాయతీలను సందర్శించి రికార్డులను పరిశీలించాలని ఆదేశించారు. అనంతరం ఇన్‌స్పెక్షన్ రిపోర్ట్‌ను అందజేయాలని పేర్కొన్నారు. అంతకుముందు అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన సెగ్రిగేషన్ షెడ్లను ఉపయోగంలోకి తెచ్చేలా, వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాల్లో పరిశుభ్రత ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఆర్డీవో నాగేంద్రం, జెడ్పీ సీఈవో యాదయ్య, డిప్యూటీ సీఈవో రామమహేశ్వర్, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏపీవోలు పాల్గొన్నారు.

1న ముగింపు ఉత్సవం

గద్వాలటౌన్, మే 27: బాలభవన్‌లో ఏప్రిల్ 24 నుంచి నిర్వహిస్తున్న వేసవి ఉచిత సాంస్కృతిక శిక్షణ జూన్ 1న ముగస్తుందని బాలభవన్ సూపరింటెండెంట్ శంకర్ సోమవారం ప్రకటనలో తెలిపారు. శిక్షణలో 650మంది చిన్నారులు పాల్గొన్నట్లు తెలిపారు. నృత్యం, సంగీతం, జానపదం, అల్లికలు, కట్లు, ఆర్ట్ ఇలా పలు సాంస్కృతిక కళల్లో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. శిక్షణను పూర్తి చేసుకున్న సందర్భంగా సాయంత్రం ముగింపు ఉత్సవాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు హాజరై చిన్నారుల ప్రదర్శనలను తిలకించి ఉత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నేడు మెగా రక్తదాన శిబిరం

అయిజ, మే 27 : నడిగడ్డ ప్రజానాయకుడు కీ.శే. ఉత్తనూర్ పులకుర్తి తిరుమల్‌రెడ్డి జయంతిని పురస్కరించుకుని మంగళవారం పట్టణంలోని ఉత్తనూర్ రోడ్డులోని బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు సంకాపురం రాముడు సోమవారం ప్రకటనలో తెలిపారు. రక్తదాన శిబిరానికి పట్టణ, మండలంలోని తిరుమల్‌రెడ్డి అభిమానులు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి రక్తదానం చేసి తిరుమల్‌రెడ్డి ఆశయాలను నెరవేర్చి ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆయన కోరారు.

వీరభద్రుడి ఆలయానికి విరాళం

పాన్‌గల్, మే 27: మండలంలోని మాందాపూర్‌లోని వీరభద్రుడి ఆలయంలో నిర్వహించే ఉత్సవానికి రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ చింతలపల్లి జగదీశ్వర్‌రావు అందించిన రూ.50వేల విరాళాన్ని సోమవారం కాంగ్రెస్ నాయకులు విజయభాస్కర్‌రెడ్డి, బుసిరెడ్డిపల్లి కృష్ణ ఆలయ నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జయరాములుసాగర్, నరేశ్ పాల్గొన్నారు.

హమాలీ కుటుంబానికి ఆర్థిక సాయం

పెబ్బేరు, మే 27: ఇటీవల ధాన్యం కొనుగోలు కేంద్రంలో ప్రమాదవశాత్తు మృతిచెందిన హమాలీ కుటుంబానికి పెబ్బేరు సింగిల్ విండో పాలకవర్గం రూ.లక్ష సాయం అందించింది. శ్రీరంగాపురం మండలం తాటిపాములకు చెందిన అంకె కుర్మయ్య మృతి నేపథ్యంలో సోమవారం సింగిల్ విండో అధ్యక్షుడు కోదండరాంరెడ్డి, డైరెక్టర్లు విజయవర్ధన్‌రెడ్డి, వాసుదేవారెడ్డి రూ.లక్ష చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కుర్మయ్య, రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.

ఒకే మండలంలో ఇద్దరు అదృశ్యం

కొత్తకోట, మే 27: మండలంలోని నిర్వేన్‌కు చెందిన పద్మకు కుమార్తె(20) ఇంటర్ పూర్తి చేసి ఇంటి దగ్గర ఉంటుంది. సోమవారం ఉదయం ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. సమీప బంధువుల ఇంట్లో వెతుకగా.. ఆచూకీ లభ్యం కాలేదు. అదే గ్రామానికి చెందిన శివతో చనువుగా ఉండేదని అతనిపై అనుమానం ఉన్నట్లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై మంజునాథ్‌రెడ్డి తెలిపారు. అలాగే కొత్తకోట పట్టణంలోని కేపీఎస్ స్కూల్ సమీపంలో తాతయ్యనాయుడు కుమారుడు ఉమాసత్యసాయి కృష్ణ(23) అదృశ్యమైనట్లు ఎస్సై మంజునాథ్‌రెడ్డి తెలిపారు. ఉమాసత్యసాయికృష్ణ ఈనెల 23న సాయంత్రం 4గంటలకు బజారుకు వెళ్తానని తిరిగి రాలేదు. ఫోన్ చేస్తే స్విచ్ఛాఫ్ వస్తుందని, సమీప బంధువుల ఇంట్లో వెతుకగా ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆచూకీ అభ్యమైతే కొత్తకోట ఎస్సై నెంబర్ 8712670621కు సంప్రదించాలన్నారు.

టీ నేతన్న యాప్‌లో పేర్లు నమోదు చేసుకోవాలి

గద్వాల రూరల్, మే 27: గద్వాల జిల్లాలో చేనేత వృత్తిపై జీవిస్తూ, జియో ట్యాగ్ కలిగి ఉన్న నేత కార్మికులు టీ నేతన్న యాప్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ తెలిపారు. చేనేత కార్మికుల ఆకలి చావులు ఉండకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వం నేతన్నల సంక్షేమానిక కొత్త పథకాలు తీసుకొచ్చే యత్నం చేస్తుందన్నారు. పథకాలు వర్తించాలంటే యాప్‌లో నమోదై ఉండాలన్నారు.

మత్స్య సొసైటీ జిల్లా ఎన్నికలు వాయిదా

వనపర్తి, మే 27: జిల్లా మత్స్యపారిశ్రామిక సహకార సంఘం మేనేజింగ్ కమిటీ ఎన్నికలు నిర్వహించేందుకు ఈనెల 24న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయగా.. అనివార్య కారణాల వల్ల నోటిఫికేషన్ రద్దు చేసినట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి టైటస్‌పాల్ సోమవారం ప్రకటనలో తెలిపారు. సొసైటీకి సంబంధించిన ఓటర్ల జాబితాలో కొన్ని సవరణల దృష్ట్యా నోటిఫికేషన్‌ను రాష్ట్ర సహకార ఎన్నికల సంస్థ రద్దు చేసినట్లు తెలిపారు.

వనపర్తి నేల మరిచిపోలేని వ్యక్తి నెహ్రూ

- ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి టౌన్, మే 27: భారత మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూను వనపర్తి నేల ఎప్పటికీ మరిచిపోకుండా గుర్తించుకుంటుందని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని నందిహిల్స్‌లోని ఎమ్మెల్యే స్వగృహంలో నెహ్రూ వర్ధంతిని పార్టీ నాయకులతో కలిసి నిర్వహించారు. అదేవిధంగా జిల్లా పార్టీ ప్రధాన కార్యాలయంలో ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతిని నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. జవహర్‌లాల్ నెహ్రూ వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలను ప్రారంభించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేశ్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, కౌన్సిలర్లు చీర్ల సత్యం, జంపన్న, కృష్ణబాబు, యాదగిరి, మధుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

జిల్లా పార్టీ కార్యాలయంలో జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న చిన్నారెడ్డి

నెహ్రూకు ఘన నివాళి

మదనాపురం, మే 27: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ సీనియర్ నాయకుడు రాంచంద్రయ్య ఆధ్వర్యంలో జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాఘవేంద్ర, కృష్ణ, సత్యశీలారెడ్డి, రామకృష్ణ, మహదేవన్‌గౌడ్, హనుమాన్‌రావు, కోటేశ్, రాజశేఖర్, మన్యం, సత్యం పాల్గొన్నారు.

స్ఫూర్తి మాత రమాబాయి అంబేద్కర్

వనపర్తి టౌన్, మే 27: ఆదర్శ వనిత, స్ఫూర్తి మాత రమాబాయి అంబేద్కర్ అని ప్రజా వాగ్గేయకారుడు రాజరాంప్రకాశ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో టీజేఏసీ ఆధ్వర్యంలో రమాబాయి అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయ సాధనలో కళ్లముందు కన్నబిడ్డలు మరణిస్తున్నా ఆ కన్నీటిని కడుపులోనే దాచుకొని అంబేద్కర్‌ను చదివించి ప్రపంచ జ్ఞానిగా మార్చిన మహిళా స్ఫూర్తిదాత రమాబాయి అని గుర్తుచేశారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు, కవి పండితులు గిరరాజాచారి, ఉద్యోగ ప్రజా సంఘాల నాయకులు నాగరాజు, దేవన్ననాయుడు, లింగంగౌడ్, బాలస్వామినాయుడు, బండలయ్య, వెంకటేశ్, కురుమూర్తి, రాములు, భాస్కర్, మహేశ్, రాందాస్ పాల్గొన్నారు.

రమాబాయి అంబేద్కర్‌కు నివాళి

అయిజ, మే 27 : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సతీమణి రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రమాబాయి అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో అఖిలపక్ష కమిటీ, ప్రజా సంఘాల నాయకులు ఆమె చిత్రపటానికి నివాళులర్పించి, రమాబాయి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

వనపర్తిలో రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీజేఏసీ నాయకులు

నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలి

- ఎంపీపీ బీసమ్మ

ఉండవెల్లి, మే 27 : నాణ్యమైన విత్తనాల రైతులకు అందుబాటులో ఉంచాలని ఎంపీపీ బీసమ్మ అధికారులకు సూచించారు. ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జబ్బార్ మాట్లాడుతూ కొత్తగా వచ్చిన పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో విధులు నిర్వర్తించకుండా ఇండ్ల వద్దే ఉంటున్నారనే ఆరోపణ వస్తున్నాయని అలాంటి వారిపై చర్యలుంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో తాసీల్దార్ సలీమ్‌ద్దీన్, వైస్ ఎంపీపీ దేవన్న పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

'ఉపాధి' కూలి రేటు పెంచాలి

అలంపూర్, మే 27 : నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా ఉపాధి హామీ కూలీల దినసరి కూలి రేట్లు పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపల్లె దేవదాసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని లింగనవాయి గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను సోమవారం పరిశీలించారు. ముందుగా కూలీలతో మాట్లాడారు. కొలతలతో సంబంధం లేకుండా రోజుకు కనీసం రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల సీఐటీయూ కార్యదర్శి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★ అర్జెంట్‌గా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & ITI మెకానిక్స్ కావలెను. మంచి జీతం, వసతి సౌకర్యం కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-339514-All

ప్